క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, పలు మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ హన్మంత్‌రావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు బిలాల్ మజీద్, మాధవనగర్, సపోటాబాగ్, సంజయ్‌గాంధీ నగర్ పరిసర ప్రాంతాలు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సైదాబాద్ 2ఆర్‌టీ మెయిన్ రోడ్, వెంగళ్‌రావ్ పీటీ, సైదాబాద్ రామాలయం, ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, లక్ష్మీనగర్ సాయిబాబా టెంపుల్ పరిసర ప్రాంతాలు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎల్‌ఐసీ కాలనీ, సైదాబాద్ ఓల్డ్ పీఎస్, వాటర‌ట్యాంక్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్ : సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు ఇలా. రూ.టమోటా 83 వంకాయ 35, బెండ 55, పచ్చిమిర్చి 85, కాకర 42, బీర 45, కాలిఫ్లవర్ 23, క్యాబేజీ 17, కారెట్ 55. దొండ 18, ఆలు 26, ఉల్లి 20, గోకర 28, దోస 23, సొర 15, పొట్ల 13, అరటి 11, చిక్కుడు 65, అర్వి 40, మునగ 45, చిలగడదుంప 45, బీట్‌రూట్ 28, కీర 18, ఫ్రెంచ్ బీన్స్ 75, క్యాప్సికమ్ 75. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

వైద్యరంగ అభివృద్ధికి ప్రాధాన్యం



మంత్రి నిరంజన్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న డా. బాలరాజు నాయుడు

సైదాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యరంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఐఎస్‌సదన్ చంపాపేట ప్రధాన రహదారిపై ఉన్న ఓనస్ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన యాక్టివ్ రోబోటిక్ సిస్టం ఆర్థోపెడిక్ రోబోట్ విభాగాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోబోటిక్ పరిజ్ఞానంతో ఓనస్ హాస్పిటల్‌లో వైద్యసేవలు అందజేయడం అభినందనీయమన్నారు.

1వ తేదీన పెన్షన్ చెల్లించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రతి నెల 1న పెన్షన్ చెల్లించాలని తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం.హన్మంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి నారాయణలు డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులకు మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, పెన్షనర్లకు రావాల్సిన డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోశాధికారి విశ్వనాథం, సలహాదారులు ఈ.బాలయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ నరహరి రావు, వైస్ ప్రెసిడెంట్ గాల్‌రెడ్డి ఉన్నారు.

సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

కవాడిగూడ: మణిపూర్‌లో గత మూడు నెలలుగా జరుగుతున్న హింసాత్మక, మహిళలపై అఘాయిత్యాల ఘటనలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని ఆలిండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు ఆర్.నాగేశ్వర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్‌బాబులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న నిరసనలపై లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో సొసైటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మణిపూర్ ఘటన భారత దేశప్రజలు తలదించుకునేలా సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలిండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎస్.నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రారం శంకర్, కోశాధికారి డి.శంకర్, సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వీణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రకళ, ప్రధాన కార్యదర్శి రేణుక, కవిత, విజయ్‌బాబు, పురుషోత్తం పాల్గొన్నారు.

దివ్యాంగులకు శాశ్వత ఉపాధి కల్పించాలి

కవాడిగూడ: ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగులకు పెన్షన్‌తో పాటు శాశ్వత ప్రాతిపదికన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. సోమవారం దోమలగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అఖిల భారత దివ్యాంగుల హక్కుల ఫోరం అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, డాక్టర్ దిడ్డిసుధాకర్‌ను కలిసి దివ్యాంగులకు కమిషన్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలన్నారు. దివ్యాంగుల హక్కుల కోసం పోరాటాలు చేసే వారికి ఎల్లప్పుడు సంఘీభావం ఉంటుందన్నారు.



మోహన్‌నగర్‌లో రోడ్డుపై పారుతున్న వరద

దంచికొట్టిన వాన

- భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం
- చెరువులను తలపించిన రహదారులు
- మలక్‌పేట్‌లో భారీ ట్రాఫిక్‌జాం

దిల్‌సుఖ్‌నగర్: ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి మలక్‌పేట్ జోన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలు, ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. ఏకధాటిగా కురిసిన వర్షానికి జనాలను భయభ్రాంతులకు గురయ్యారు. నల్గొండక్రాస్ రోడ్డు, మలక్‌పేట్, మూసారాంబాగ్ చౌరస్తా,దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట్‌లలో ట్రాఫిక్ స్థంబించింది.ప్రధాన రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. మూసారాంబాగ్ నుంచి అంబర్‌పేట్‌కు వెళ్లే బ్రిడ్జిపై నుంచి మూసీనది ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి.

ఎల్‌బీనగర్ పరిధిలో

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలో వివిధ కాలనీలో వరద నీరు భారీగా వచ్చి చేరింది. ఎల్‌బీనగర్ పరిధిలోని గడ్డిఅన్నారం, చైతన్యపురి, కొత్తపేట మోహన్‌నగర్, లింగోజిగూడ అవేర్ గ్లోబల్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలు వర్షం నీటితో నిండిపోయాయి. భారీ వర్షంతో దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, ఎల్‌బీనగర్, నాగోలు, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి నగర్ ప్రాంతలో భారీగా ట్రాఫిక్ నిలిచింది.















ఓల్డ్ మలక్‌పేట్: పోచమ్మ ఆలయం ముందున్న ప్రధాన రహదారిపై పారుతున్న వరద దృశ్యాలు

ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన



మలక్‌పేటలో ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రం వద్ద డీసీ జయంత్

చాదర్‌ఘాట్: ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మలక్‌పేట సర్కిల్–6 డీసీ జయంత్ తెలిపారు. సోమవారం మలక్‌పేటలో ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రం వద్ద ఆయన మాట్లాడారు. ఈ నెల 20న స్టాటిక్ టీమ్, మొబైల్ టీమ్‌లతో పారంభమైన అవగాహన కార్యక్రమాలు రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు కొనసాగుతాయన్నారు. ఈవీఎం, వీవీపాట్స్ ద్వారా జరిగే ఓటింగ్ ప్రక్రియపై ప్రజలకు వివరిస్తారు. స్టాటిక్ టీమ్ మలక్‌పేట డీసీ కార్యాలయం, పోలింగ్ స్టేషన్లు, కాలనీల్లో మొబైల్ టీమ్‌లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయన్నారు.

మంత్రికి ధన్యవాదాలు



బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అర్జున్

బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన మంత్రి సబితారెడ్డికి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్ ధన్యవాదాలు తెలిపారు. 28వ డివిజన్‌లోని శ్రీనిలయం టౌన్‌షిప్ కాలనీలో సోమవారం బీటీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్, బడంగ్‌పేట్ కార్పొరేటర్, సూర్లగంటి అర్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ శ్రీనిలయం టౌన్‌షిప్‌లో బీటీ రోడ్డు పనుల కోసం హెచ్ఎండీఏ నుంచి రూ.1.25 కోట్ల నిధులను మంత్రి మంజూరు చేయించారని తెలిపారు. డివిజన్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మాద్రస్ జిల్లా పరిషత్ ఉన్నత భవనం పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టు వెంకటేశ్, శర్మ, శివాణిరెడ్డి, మురళి, అనిల్, యాదయ్య, సూర్యతేజ్, కిట్టు, శివ, శంకర్‌రెడ్డి, ఆర్ఎంఆర్, శ్రీనిలయ, జనప్రియా, శ్రీకృష్ణ, మాతృశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతి

బోడుప్పల్: 5వ డివిజన్ పరిధిలోని ఎస్ఐఎస్‌కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించి కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా వినతి పత్రంలో కోరారు. తిరుపతిరెడ్డి, పబ్బు సత్యనారాయణ, భిక్షమాచారి, సత్యనారాయణ, మల్లయ్య, బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణపై మాల ప్రజా సంఘాల ఆందోళన

కవాడిగూడ: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాల ప్రజాసంఘాల చైర్మన్ చెన్నయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పదేళ్లుగా పరిపాలిస్తున్న కేంద్రం ఎస్సీ వర్గీకరణపై మాట్లాడలేదని ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాల, మాదిగల మధ్య చిచ్చుపెడుతోందని ఆరోపించారు. ఒక వర్గం ఓట్లను దండుకోవడం కోసమే బీజేపీ కుల రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కిషన్‌రెడ్డి ఎక్కడ పోటీ చేసిన మాలలు ఆయనను ఓడించేందుకు పోరాడతామని హెచ్చరించారు. ఆందోళనకు అనుమతి లేకపోవడంతో పోలీసులు ఆందోళనకారులను వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. జేఏసీ వర్కింగ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, రమేష్, ప్రకాష్, సత్యనారాయణ, శ్రీనివాస్, నాగరాజు, ఆనంద్, కృష్ణమూర్తి, వెంకటేష్, శంకర్, కల్యాణ్, ప్రసాద్, సుభద్ర, సంగీత తదితరులున్నారు.

గుంపుగా దాడిచేసిన వారిపై ఉదాసీనంగా వ్యవహరించొద్దు

అంబర్‌పేట: దుకాణం యజమానిపై దాడిచేసిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు ఈస్ట్‌జోన్ డీసీపీ సునీల్‌దత్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం అంబర్‌పేటలోని ఈస్ట్‌జోన్ కార్యాలయంలో డీసీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 22న గోల్నాకలో డిజిటల్ ప్రింటింగ్ దుకాణంలో పని చేసే ఓ వర్గం యువకుడిని పనిలో నుంచి తొలగించడంతో అతడు మరికొంత మందితో కలిసి దుకాణంపై దాడిచేసిన విషయం తెలిసిందే. దుకాణ యజమానితో పాటు అందులో పని చేసే సిబ్బందిపై సైతం దాడిచేసి గాయపరిచాడు. దీనిపై పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని బీజేపీ నేతలు డీసీపీని కోరారు. బీజేపీ నేతలు గౌతమ్‌రావు, బి.వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ అమృత పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు.



ఆలయ కమిటీ ఎన్నిక

ఎల్‌బీనగర్ నియోజకవర్గం బీఎన్‌రెడ్డి డివిజన్ సహేబ్‌నగర్ వాజ్మీయగూడ పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొరంద కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కొంగర రమేష్, సెక్రటరీగా పొరంద సంగయ్య, జాయింట్ సెక్రటరీగా కొంగర గిరీష్ తదితరులను ఎన్నుకున్నారు.

–సాక్షి, సిటీబ్యూరో

పీఆర్‌సీ కమిటీ వెంటనే వేయాలి



ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మలక్‌పేట: పీఆర్‌సీ కమిటీని వెంటనే వేసి, ఐఆర్ ప్రకటించాలని పీఆర్‌టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పర్తి తిరుపతిరెడ్డి అన్నారు. 2023 సభ్యత్వ నమోదు వారోత్సవాల సందర్భంగా సోమవారం మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య శ్రీ కార్డులు అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేటట్లు ఇవ్వాలని, పెండింగ్ బిల్లుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సైదాబాద్ మండల అధ్యక్షుడు మండడి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వంగాల ప్రశాంత్ రడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సాంబశివరావు, ఎం. శ్రీనివాస్‌రెడ్డి, నరసరాజు, సి. శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పిస్తా



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పిస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. జలమండలి అధికారులతో కలిసి సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గతంలో వాటర్ వర్క్స్ ఎండీగా దానకిషోర్ ఉన్నప్పుడు ఎల్‌బీనగర్‌కు 48 కిలో మీటర్ల వాటర్ పైప్‌లైన్ మంజూరు చేశారని దానిలో ఇప్పటి వరకు 28 కిలో మీటర్ల పూర్తయిందన్నారు. నియోజకవర్గంలో 80 శాతం ఇళ్లకు మంచి నీటి సౌకర్యం కల్పించామని త్వరలో పూర్తి స్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు నూతనంగా ఏర్పడిన కాలనీలకు ముందుగా మంచి నీటి సౌకర్యం కలిపించడానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ సీజీఎం అమరేందర్ రెడ్డి, జీఎంలు బలరాంరాజు, వినోద్, అధికారులు సరిత, రవీందర్‌రెడ్డి, రమ్యభారతి పాల్గొన్నారు.

ఇదేం చెత్తపని!

ఇష్టానుసారంగా వ్యర్థాల పారబోత | పర్యవేక్షణ లేక దుర్గంధంగా కాలనీలు | ఫిర్యాదు చేస్తున్న కాలనీల వాసులు | విస్మరిస్తున్న అధికారులు



పార్కులో పేరుకుపోయిన చెత్త

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం.. కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆయా ప్రాంతాల వాసుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎల్‌బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం, వనస్థలిపురం, లింగోజిగూడ, చంపాపేట తదితర ప్రాంతాల్లో ఎటు చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని సుష్మా థియేటర్‌కు వెళ్లేదారి స్విమ్మింగ్‌పూల్ వెళ్లే రోడ్డులో ప్రధాన రహదారిపై ప్రతినిత్యం చెత్త రిక్షాలో తీసుకువచ్చి రోడ్డు వేయడంతో దుర్వాసన వెదజల్లుతుంది. వనస్థలిపురంలోని స్కేటింగ్ ప్లేగ్రౌండ్ పార్కులో చెత్తకుప్పలు నెలల తరబడి పేరుకుపోయినా తరలించే వారే కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. రోడ్ల మరమ్మతులలో వెలువడిన వ్యర్థాలను తీసుకువచ్చి పార్కులో పోస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని జీహెచ్ఎంసీ ఎల్‌బీనగర్ సర్కిల్ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలపై దృష్టి సారించాలని కోరుతున్నారు. –హస్తినాపురం



సుష్మావెళ్లే రోడ్డు స్విమ్మింగ్‌పూల్ రహదారిలో రిక్షాలో చెత్త తీసుకొచ్చి వేస్తున్న దృశ్యం